## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని కపిలేశ్వరపురం గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఎంపిడిఒ కె.రత్నకుమారి, ఎఇఒ కె.తాతారావు అన్నారు. స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో కోనసీమ క్రీడోత్సవం ఆటల ఆరోగ్యం ఉత్సవాల్లో భాగంగా గురువారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతులను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ సాయంతో రాష్ట్ర బాస్కెట్‌బాల్ సెక్రెటరీ గన్నమనేని చక్రవర్తి సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి సోనియా, శీలం భాస్కరరావు, ఉప సర్పంచ్ బి.రాంబాబు, ఎస్ఎంసి చైర్మన్ కొప్పిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న సర్పంచ్, ఎంపిడిఒ

# ప్రమాదాల నివారణకు చర్యలు

- కలెక్టర్ మహేష్‌కుమార్ అధ్యక్షతన జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో రహదారి ప్రమాదాలు నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారుల ను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారుల్లో రహదారులను నిర్మిస్తున్న సంబంధిత ఏజెన్సీలు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్న అంశంపై ప్రయివేటు ఏజెన్సీతో ఆడిట్ నిర్వహించి 20 రోజుల్లోపు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై చాలా ప్రదేశాలలో సైన్ బోర్డులు కనిపించడం లేదని వాటిని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లలో ప్రమాదాలను నివారించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని ముఖ్యమైన జంక్షన్లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అనుభవం ఉన్న ట్రాన్స్పోర్ట్ ఇంజనీర్లతో సర్వే నిర్వహించి ప్రమాదాలు జరగడానికి కారణాలను అన్వేషించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈతకోట నుంచి పి.గన్నవరం వరకు బ్యాంకు కెనాల్ రోడ్డు మీద ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో సంబంధిత రహదారుల మీద క్రాష్ బ్యారియర్స్‌ను నిర్మించే అంశాన్ని పరిశీలించాలన్నారు. జిల్లాలో కాలువలు, డ్రయిన్ల పక్కన ఉన్న రాష్ట్ర, జాతీయ రహదారులు ఎన్ని ఉన్నాయో నివేదిక ఇస్తే ఆయా వివరాలను ఆర్అండ్‌బి కార్యదర్శికి పంపి సంబంధిత రోడ్లమీద రహదారి భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు కావలసిన నిధులను మంజూరు చేయించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. 2024 సంవత్సరంలో జిల్లాలో సుమారు 449 రోడ్డు ప్రమాదాలు జరిగాయని వీటి లో 23 ప్రాంతాలలో ఎక్కువ ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో వాటిని బ్లాక్ స్పాట్లుగా గుర్తించామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. 23 బ్లాక్ స్పాట్లలో ఆర్అండ్‌బి, రవాణా, సంబంధిత రోడ్ల ప్రాజెక్టు డైరెక్టర్లు సందర్శించి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని రోడ్లలో పక్కన ఉన్న పొదలను తొలగించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇరుకుగా ఉన్న ఈదరపల్లి బ్రిడ్జి, అమలాపురం డంపింగ్ యార్డ్ సమీపంలోని బ్రిడ్జి, నల్ల వంతెన ఎర్ర వంతెన తదితరాలను విస్తరించేందుకు లేదా ప్రత్యామ్నాయంగా వంతెనలు నిర్మించేందుకు సమగ్ర ప్రాజెక్ట్ నివేదికను రూపొందించి సాయిల్ ఎనాలసిస్ చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు గుర్తించడానికి అవసరమైన పరికరాల కోసం కలెక్టర్‌కు నివేదిక పంపాలన్నారు. జాతీయ రహదారులలోని వంతెనల మీద సోలార్ లైటింగ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అధిక లోడు తో నడుస్తున్న వాహనాల కారణంగా రోడ్లు ఛిద్రం అయిపోతున్న నేపథ్యంలో అధిక లోడుతో నడుస్తున్న వాహనాలపై రవాణా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు, అడిషనల్ ఎస్‌పి ఎవిఆర్‌పిబి ప్రసాద్, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రాము, జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాస్, డిఎంహెచ్ఒ ఎం. దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ కె.కార్తీక్, పంచాయతీరాజ్ డిఇఇ ఎ.రాంబాబు,జాతీయ రహదారి 216, 216ఎ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, పాల్గొన్న ఎస్‌పి, వివిధ శాఖల అధికారులు

### కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కోడిపందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి కోడి పందేల నిర్వహణను అడ్డుకోవడానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోడిపందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని సంక్రాంతి సందర్భంగా ఎవరైనా కోడిపందేలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గేమింగ్ చట్టం 1974, జంతు హింస నివారణ చట్టం 1960 ప్రకారం క్రిమినల్ చర్యలు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో కూడిన ప్రత్యేక బందాలను నియమించి కోడిపందేలు నిర్వహించకుండా సంబంధిత బందాలు ప్రత్యేక దృష్టి సారించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా రికార్డింగ్ డాన్సులు నిర్వహించరాదని రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహిస్తే ఆయా ప్రయివేటు స్థలాలను జప్తు చేసే విధంగా రెవెన్యూ చట్టాల ప్రకారం అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. జిల్లాలో సంక్రాంతి సందర్భంగా ప్రభల తీర్థాలు నిర్వహించే జగ్గన్న తోట, అంబాజీపేట, శివకోడు తదితర ప్రాంతాలలో జనం రద్దీ కారణంగా తొక్కిసలాట జరగకుండా సంబంధిత మేనేజ్మెంట్ కమిటీలు తగిన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత ఆర్‌డిఒ లు మేనేజ్మెంట్ కమిటీలతో సమావేశాలు నిర్వహించి తగిన సూచనలు చేయాలన్నారు. రెవెన్యూ, పోలీస్, ఆర్అండ్‌బి, ఇపిడిసిఎల్, అగ్నిమాపక అధికారులు, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలతో కూడిన మండల స్థాయి బృందాలను నియమించి సంబంధిత ప్రభల తీర్థాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని జెసిని ఆదేశించారు. గత అనుభవాలను దష్టిలో ఉంచుకొని కోడి పందేలు జరుగుతాయని ముందస్తు సమాచారం ఉన్న ప్రాంతాలలో 144 సెక్షన్ అమలు చేసేలా సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారులు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. సంక్రాంతి సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయ పద్ధతులలో సంక్రాంతి నిర్వహించుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు మాట్లాడుతూ గతంలో కోడిపందేలు నిర్వహిస్తూ పట్టుబడిన సుమారు 785 మందిని బైండోవర్ చేస్తామన్నారు. జిల్లాలో ఎక్కడా కోడిపందేలు నిర్వహించకూడదని నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం ఆర్‌డిఒలు కె.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల, అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ పరీక్షల్లో సత్తా చాటాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

పదోతరగతి విద్యార్థిని, విద్యార్థులు పబ్లిక్ పరీక్షల పట్ల భయాందోళనలను విడనాడి కృషి, పట్టుదలతో చదివి సత్తా చాటాలని జెసి టి.నిషాంతి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని కామనగరువు అప్పన్నపేట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ, ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జనుపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల నందు 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ఉచిత పంపిణీ కార్యక్రమం ఆమె చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృషి పట్టుదల తోడైతే విజయం మన సొంతం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పరీక్షల పట్ల భయాందోళనను విడనాడి మనోధైర్యాన్ని పెంపొందించుకొని విద్యా సామర్థ్యాలను నిరూపించుకోవాలని న్నారు. ముఖ్యంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలపై ఉన్న భయాందోళనలను ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశాలపై ఉపాధ్యాయులు సమగ్రమైన అవగాహనను పెంపొందిస్తూ నిర్భయంగా పరీక్షల రాసేందుకు కార్యోన్ముఖులను చేయాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు పబ్లిక్ పరీక్షల ద్వారా ప్రతిభను చాటుతూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి.సూర్య ప్రకాశం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కామనగరువులో పుస్తకాలు, పెన్నుల పంపిణీలో పాల్గొన్న జెసి

## కాటన్ ట్రోఫీ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న గోదావరి సర్ ఆర్థర్ కాటన్ ట్రోఫీ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ టి.రాజేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ నెల 11, 12,13 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించే పోటీలకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పోటీల్లో పాల్గొనేందుకు 300పైనే వస్తున్నారని ఆయన తెలిపారు. 11న ముగ్గులు, గాలిపటాల పోటీలు, 12, 13 తేదీలలో ఈతల, పడవల పోటీలు నిర్వహిస్తారు. కేరళ స్థాయిలో డ్రాగన్ బోట్ ఫెస్టివల్ పేరుతో పడవల పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి నగదు రూపంలో బహుమతులను అందజేస్తామన్నారు. ఏర్పాట్లను పూర్తి చేసి గురువారం పడవలతో ట్రైల్ రన్ నిర్వహించారు. పోటీలలో పాల్గొనే వారికి మూడు రోజులు ఉండేలా అన్ని ఏర్పాట్లను చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను జిల్లా నలుమూల నుంచి వచ్చే ప్రేక్షకులు వీక్షించేలా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు ఇప్పటికే ఈ పోటీలను చూసేందుకు మండలంలోని గ్రామాలకు బంధువులు స్నేహితులు చేరుకున్నారు.

పడవలతో ట్రయల్ రన్ నిర్వహణ

## సమస్యలకు నిలయం 'ఈతకోట' పాఠశాల

### రోడ్డు, మంచినీరు లేక విద్యార్థుల అవస్థ

ప్రజాశక్తి - రామచంద్రపురం

నడిచేందుకు రోడ్డు, తాగేందుకు మంచినీరు లేక విద్యార్థులు ఇక్కట్లకు గురవుతున్న ఈత కోట చెరువు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు . దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. కె. గంగవరం మండలంలోని మారుమూల ప్రాంతమైన ఎర్ర పోతవరం శివారు గల ఈతకోట చెరువు గ్రామం లో 1935లో పాఠశాల నిర్మించారు. అది శిథిలావస్థకు చేరుకోవడంతో 2005లో అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. అయితే అప్పటినుంచి ఇప్పటివరకు ఈ పాఠశాలకు రోడ్డు లేదు. దీంతో ఇక్కడ విద్యార్థులు ఇక్కట్లు కు గురవుతున్నారు. ఈ పాఠశాలకు రోడ్డు ఆక్రమణ గురి కావడంతో పాటు ఉన్న రహదారి పూర్తిగా పిచ్చి మొక్కలు, తుప్పలతో మూసుకు పోయింది. దీంతో విద్యార్థులు వర్షం వస్తే పాఠశాలకు వెళ్లే పరిస్థితి లేదు. అదేవిధంగా పాఠశాలకు తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అవస్థ పడుతున్నారు. ఇక్కడ చేతిపంపు వేసినా అందులో మంచినీళ్లు రాక ఇంటి వద్ద నుండి నీళ్లు తెచ్చుకోవాల్సిన ఏర్పడింది. దీంతో పాటుగా పాఠశాలకు వంట చేసేందుకు షెడ్ లేక పాఠశాల గదిలోనే ఒక మూల వంటలు కొనసాగిస్తు న్నారు. 2005లో నిర్మించిన భవనం కూడా ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. విద్యార్థులు తరగతి గదులు కిందకు దిగబడిపోవడంతో కూర్చుని చదువు కునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో బయట అరుగుపెనే విద్యాబోధన సాగిస్తున్నారు. దీనిపై ఇక్కడ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు ప్రజాశక్తితో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు. పాఠశాలకు రోడ్డు సదుపాయం కల్పించి భవనాన్ని ఆధునికీకరించాలని, మంచినీటి సౌకర్యం వంటషెడ్డు నిర్మించాలని విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పాఠశాల బయట అరుగుపైనే విద్యాభ్యాసం

## మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - అల్లవరం

మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మండల ప్రత్యేక అధికారి కర్నిడి మూర్తి పేర్కొన్నారు. స్థానిక మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యిళ్ల శేషగిరిరావు అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి కర్నిడి మూర్తి హాజరయ్యారు. సమావేశంలో 2024 -2025 సంవత్సరం సవరణ అంచనాలు బడ్జెట్ మొత్తం రూ.31,44,75,002, 2025-2026 సంవత్సరం అన్ని పద్దులు నుంచి బడ్జెట్ ఆదాయపు అంచనాలు రూ.32,95,18,600, వ్యయం అంచనాలు రూ.34,94,79,800 బడ్జెట్ ప్రవేశపెట్టారు.. ఎంఇఒ కిరణ్ బాబు మాట్లాడుతూ మండలంలో గోడి గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని తయ్యారు చేసిన మ్యాజికల్ అంబ్రెల్ల మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో మొదటి బహుమతి సాధించింది అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి హైస్కూల్ విద్య ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు, ప్రయిమరీ పాఠశాలలు ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు పాత విధానంలో కొనసాగుతాయన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ స్వామి మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా పాత ప్రాజెక్టులు మార్చి 31 లోపల పూర్తి చేస్తామన్నారు. కొత్తగా రూ.60 కోట్లతో చేపట్టి వలసిన పనులకు అంచనాలు తయారు చేసి పంపామన్నారు. డ్రయిన్స్ ఎఇ సునీత మాట్లాడుతూ డ్రయిన్స్‌లో తూడు తొలగించడానికి చిన్న డ్రెయిన్స్‌లో పూడికతీతకు ఎస్టిమేషన్ సిద్ధం చేసి పంపామన్నారు. పెద్ద డ్రెయిన్స్‌కు సంబంధించి నాబార్డ్, డిజాస్టర్ మేనేజ్మెంట్‌కు చేయవలసిన పనులకు అంచనాలతో ప్రతిపాదనలు పంపామన్నారు. సందర్భంగా సభ్యులు దాళ్వా సాగుకు నీరు ఎద్దడి లేకుండా చూడాలని, డ్వాక్రా గ్రూపులో యాని మేటర్లు సభ్యులు నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, గత ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు అవ్వలేదని, గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉన్నాయని రాత్రి వేళలో తీరం వెంబడి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని వాటిపై సంబధిత అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. గ్రామాలలో కుక్కల సమస్య అధికంగా ఉందని, మండల సమావేశానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చూడాలన్నారు. పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమస్యలపై విచారణ చేసి సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొత్త పెన్షన్, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి లోన్లు సంబంధించి సభ్యులు అడగగా ప్రభుత్వం నుంచి గైడ్లెన్స్ రాలేదని వచ్చిన వెంటనే తెలియజేస్తామన్నారు. గ్రామాల్లో చేపడుతున్న సర్వేలు, అభివృద్ధి పనులు తమకు దృష్టికి తీసుకురావడం లేదని కొంతమంది సర్పంచులు ,ఎంపీటీసీలు దష్టికి తీసుకురాగా ఇకపై ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని అధికారుల కు సూచించారు. వివిద శాఖల అధికారులు మండలం చేపడుతున పనులు, చేయవలసిన పనులకు సంబంధించిన ప్రపోసల్స్ ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కృష్ణమోహన్, తహశీల్దార్ వివిఎల్.నరసింహారావు, జడ్‌పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి, వైస్ ఎంపిపి వడ్డీ గంగ, పల్లి జేమ్స్, మండల స్థాయి అధికారులు ,సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి కర్నిడి మూర్తి

## డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను ఎట్టకేలకు పరిష్కరించారు. ఆలయం వెనక గల కైలాస భూమి శ్మశాన వాటిక ప్రక్కన ద్రాక్షారమ నలువైపుల నుంచి వచ్చే చెత్త చెదారం వేస్తూ ఉండటంతో తీవ్ర దుర్వాసనతో ప్రజలకు యాత్రికులకు అసౌకర్యంగా ఉండి సమస్యగా తయారైంది.. ఈ డంపింగ్ యార్డ్ సమస్యను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన గత ఆర్‌డిఒ సుధాసాగర్‌కు బాధ్యతలను అప్పగించారు. కలెక్టర్ కి నివేదికలను పంపించి ద్రాక్షారామంలో ఆదివారపు పేట వెళ్లే దారిలో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని డంపింగ్ యార్డ్ కు కేటాయించడంతో సమస్య పరిష్కారమైంది. దీనిని ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి పంచాయతీ సిబ్బంది ప్రారంభించారు. ఈ మేరకు గురువారం నుండి కొత్త డంపింగ్ యార్డ్ చెత్తను తరలిస్తున్నామని ఎంతోమంది అధికారులు, నాయకులు చేయలేని పనిని మంత్రి సుభాష్ సారథ్యంలో చేయడం పట్ల సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు.

వాహనాలతో డంపింగ్ యార్డ్ కు చెత్త తరలింపు

## గ్రామ కార్యదర్శులతో డిఎల్‌పిఒ సమీక్ష

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని గ్రామ కార్యదర్శులకు గురువారం డిఎల్‌పిఒ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలోగా ఇంటి పనులన్నీ వసూలు చేయాలని సూచించారు. అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి వాటి నుండి ఎరువుల తయారీ సంపద సంపద ఉత్పత్తి కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రికార్డులని ఎప్పటికప్పుడు సక్రమంగా రాసి ఉంచుకోవాలని రికార్డులను భద్రపరుచుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో నిత్యం జరిగే పరిశుభ్రత పారిశుధ్యం, డ్రయినేజీ, క్లీనింగ్ వంటి పనులన్నింటిని పిఆర్‌వన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు, సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ దాసి మీనా కుమారి, ఈశ్వరరావు ,అధ్యక్షతన జరిగిన దుస్తులు పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు సంక్రాంతిని పురస్కరించుకుని పంచాయతీ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు దుస్తులు, సేఫ్టీ కిట్లను అందజేశారన్నారు. కార్యక్రమంలో గుణ్ణం సుబ్బరాజు , కార్యదర్శి సత్తిబాబు, వార్డు సభ్యులు సచివాలయం ఉద్యోగులు పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వల్లూరులో దుస్తుల అందజేత

## కార్టూ'నిజం'




# ఘనంగా సంక్రాంతి సంబరాలు

రామచంద్రపురంలో 'మోడ్రన్'లో సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొన్నమంత్రి సుభాష్

ప్రజాశక్తి - యంత్రాంగ

జిల్లాలో పలుచోట్ల సంక్రాంతి సంబరాలు గురవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు సంప్రదాయదుస్తులతో సంబరాల్లో పాల్గొన్నారు.

**రామచంద్రపురం:** పట్టణం ముచిమిల్లిలో ఉన్న మోడరన్ ఎబిసి ప్రయిమరీ స్కూల్ నందు సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి, మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు, మోడరన్ ప్రయిమరీ స్కూల్ స్టాఫ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, భోగి మంటలు, గాలిపటాల ప్రదర్శన, బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ముల్లారావు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో హెచ్ఎం ఎల్.రాణి అధ్యక్షతన సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులను ధరించి పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు.

సిద్ధార్థలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ వేషధారణలు

అమలాపురంలో సంక్రాంతి సంబరాలు పాల్గొన్న విద్యార్థులు

కార్యక్రమాలను మాజీ జడ్‌పిటిసి సభ్యులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ తదితరులు తిలకించారు. పీడీ గొలకోటి ఫణీంద్రకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అమలాపురం:** స్థానిక హనుమాన్ ఎస్‌పిఆర్ఎమ్‌బ్లూ (ఇఎం) హైస్కూల్లో స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఎస్.శ్రీ రామ సతీష్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన ప్రభలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. పట్టణ వీధుల్లో ప్రభలను ఊరేగిస్తూ తెలుగు సంప్రదాయాలను చాటిచెప్పారు. కార్యక్రమంలో స్కూల్ స్టాప్ సభ్యులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు**: గోగన్నమఠం యుపి స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వైస్ ఎంపిపి భూపతి లక్ష్మి,సర్పంచ్ అల్లువిజయలక్ష్మి ప్రారంభించారు పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, భోగి మంటలు, గాలిపటాల ప్రదర్శన, బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ మాజీ ఛైర్‌పర్సన్ వర్మ, మాజీ సర్పంచ్ లంకే శ్రీనివాస్, హెచ్ఎం బావిశెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

గోగన్నమఠం యుపి స్కూల్లో సంబరాలను ప్రారంభిస్తున్న సర్పంచ్

# ఎస్.యానాం బీచ్ అభివృద్ధి పనుల పరిశీలన

**ప్రజాశక్తి, ఉప్పలగుప్తం**

ఎస్.యానాం బీచ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, కలెక్టర్ రావిలాల మహేష్‌కుమార్ తో కలిసి పరిశీలించారు. బీచ్ లో అభివృద్ధి పనుల వివరాలను పిఆర్,డిఇఇ, పిఎస్ రాజ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ఆనందరావు మాట్లాడుతూ ఎస్.యానాం బీచ్‌ను పర్యాటకులు ఆకర్షించే విధంగా అన్ని విధాల అభివృద్ధి చేసి ఆంధ్ర గోవా బీచ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. భారతదేశంలోని పర్యాటక కేంద్రాలలో ఎస్.యానాం బీచ్ పేరు చేర్చడమే తన ధ్యేయమన్నారు. రానున్న సంక్రాంతి పండుగకు బీచ్ లో మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మూడు రోజులపాటు భారీ ఈవెంట్ లు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ప్రజలు మూడు రోజులపాటు బీచ్‌కు వచ్చి ఆహ్లాదం పొందాలని ఎంఎల్‌ఎ ఆనందరావు కోరారు. వారి వెంట నీటి సంఘం అధ్యక్షులు డిసి ఛైర్మన్ దంగేటి వెంకటరెడ్డి నాయుడు,నాయకులు పినిశెట్టి నరసింహారావు, పలచోళ్ళ పద్మనాభం, అయితాబత్తుల రాజశేఖర్, ఉలిశెట్టి దొరబాబు, అయితాబత్తుల అజయ్ సింగ్, సత్తి చిన్న, చీకట్ల శ్రీను, మాగాపు శ్రీను, పలచోళ్ళ బుజ్జి, కోటిపల్లి రాజు, పలచోళ్ళ గోపి, ఆకేటి పెద్ద తదితరులు ఉన్నారు.

పనులపై చర్చిస్తున్న ఎంఎల్‌ఎ ఆనందరావు, కలెక్టర్ మహేష్‌కుమార్

## ప్రభల తీర్థాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**ప్రజాశక్తి - అంబాజీపేట**

అంబాజీపేట(మాచవరం), జగ్గన్నతోట(మొసలపల్లి), వాకలగరువు, చిరతపూడి (డామ్ సెంటర్) తదితర ప్రాంతాలలో సంక్రాంతి సందర్భంగా జరిగే ప్రభల తీర్థాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ అన్నారు. మొసలపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం వివిధ శాఖల అధికారులు, మేనేజ్మెంట్ కమిటీతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ప్రభల తీర్థాలు నిర్వహించే ప్రాంతాలలో ముక్కామల పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని వైద్యాధికారిణి ఎ.ఇంద్రావతి తెలిపారు. జగ్గన్నతోట పరిసర గ్రామపంచాయతీ ల ఆధ్వర్యంలో పారిశుధ్య చర్యలు చేపట్టి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని ఎంపిడిఒ జివి.సరోవరరావు అన్నారు. ప్రభల తీర్థాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ఐ కె.చిరం జీవి తెలిపారు. రెవెన్యూ, పోలీస్, ఆర్అండ్‌బి, విద్యుత్, అగ్నిమాపక అధికారులు, ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డిలతో కూడిన మండల స్థాయి బృందాలు ఏర్పాటు చేశామన్నారు. జగ్గన్నతోట ప్రభల వెళ్లే ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, ఎంపిడిఒ జివి.సరోవరరావు, మొసలపల్లి సర్పంచ్ దంతులూరి ఉమాదేవి శ్రీనివాసరాజు, గంగలకుర్రు సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు, పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు, టిడిపి నియోజకవర్గ కో కన్వీనర్ డివివి.సత్య నారాయణ, ప్రభల ఉత్సవ కమిటీలు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న ఆర్‌డిఒ శ్రీకర్

## అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**ప్రజాశక్తి - యంత్రాంగం**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసన ఆయనను మంత్రి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద వినతిపత్రాలు అందజేశారు.

**మామిడికుదురు:** పి సి సి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంఎల్‌ఎ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో పార్లమెంట్లో కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉద్దేశించి అమిత్ షా రాజీనామా చేయాలని, మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నగరం లో అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం తీర్మానం చేశారు తీర్మాన ప్రతిని విగ్రహం వద్ద ఉంచారు. అనంతరంతిరుపతి తొక్కిసలాటలో చనిపోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, పిసిసి సభ్యులు మాచవరపు శివన్నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అప్పన శ్రీరామకష్ణ, చిట్టాల రామ జోగేశ్వరరావు, నీతిపూడి బాల సత్యనారాయణ, ఆదుర్తి నారాయణమూర్తి, బొంతు రాజేంద్ర ప్రసాద్, నేతల నాగరాజు, ఆర్య శీను, బత్తుల సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** : డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై క్రిమినల్ కేసు నమోదు చేసి బర్తరఫ్ చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలా పిలుపు మేరకు గురువారం నియోజకవర్గ ప్రధాన కేంద్రాల్లో అమితా షా ను బర్తరఫ్ చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహాల వద్ద వినతి పత్రాలు అందించే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా బుద్ధ పార్కు ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాలెపు ధర్మారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాల యానికి ప్రదర్శనగా వెళ్లి కమిషనర్ రవి వర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డీ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ దివి వెంకటేశ్వర రావు మల్లాడి గోపి, గోడి భాస్కర రావు, కాశి అచ్యుత రామయ్యా, మెండి కొండ బాబు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉప్పలగుప్తం బాలయోగి పార్కులో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అయితాబత్తుల సుభాషిని ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కోఆప్షన్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల అబ్బాయి, ఎపిసిసి సభ్యురాలు దోనిపాటి విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మకాయల నాగేంద్రప్రసాద్, పండు సత్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో డిసిసి తీర్మాన ప్రతిని అంబేద్కర్ విగ్రహానికి సమర్పిస్తున్న కొండేటి చిట్టిబాబు

## మాజీ ఎంఎల్‌ఎ అప్పారావుకు నివాళి

**ప్రజాశక్తి - రామచంద్రపురం**

మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అప్పారావు 38వ వర్ధంతిని వెంకటాయపాలెం, ద్రాక్షారామ నరసాపురపుపేట గ్రామాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడుతూ పిల్లి అప్పారావు పేదలకు చేసిన సేవలు కొనియాడారు. ఆయన నేటి తరానికి ఆదర్శప్రాయుడని ఆయన ఆశయా లను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అప్పారావు తనయుడు పిల్లి శ్రీనివాస రామారావు , ఎపి ఐడిసి మాజీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని, మండల ఉపాధ్యక్షులు నరాల రాజ్యలక్ష్మి, సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమారి, వైస్ సర్పంచ్ గంధం బుజ్జి, మాజీ సర్పంచ్ పిల్లి రాంబాబు, దడాల రవికుమార్ తాలూకా శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు నరాల ఏడుకొండలు, కడలి రామకృష్ణ, పాలిక అప్పారావు, అనుసూరి వెంకటరమణ, శెట్టిబలిజ, ఎస్‌సి సంఘాల తదితరులు పాల్గొని పిల్లి అప్పారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ద్రాక్షారామలో పిల్లి అప్పారావు వర్ధంతి సభ

## అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు

**ప్రజాశక్తి - కపిలేశ్వరపురం**

సంక్రాంతి సంబరాల పేరుతో కోడిపందేలు తదితన అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ పి.చిన్నారావు, అంగర ఎస్ఐ డి.రవి కుమార్ హెచ్చరించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రెవెన్యూ పోలీస్ సిబ్బంది వీటిపై నిఘా ఉంచిందని ఎవరైనా చట్టం విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - మామిడికుదురు**

మండల ఎస్‌టియు శాఖ ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం ఎంఇఒలు లక్ష్మీనారాయణ, వెంకన్నబాబు చేతుల మీదుగా టెన్త్ స్టడీ మెటీరియల్స్ ఆవిష్కరించారు. ఎస్‌టియు మండల ప్రధాన కార్యదర్శి కెవి.రాఘవరావు ఆర్థిక సాయంతో మండల పరిధిలో 12 హైస్కూల్‌కు సంబంధించి పరిమిత సంఖ్యలో స్టడీ మెటీరియల్స్ సమకూర్చారు. మామిడికుదురు హైస్కూ ల్ టెన్త్ విద్యార్థులకు హెచ్ఎం సిహెచ్.నిరంజని చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో మట్ట నాగరాజు, బత్తుల రమేష్‌బాబు, వడ్లమూడి రాజు, శిరిగినీడి శ్రీరామకృష్ణ, తాడి సుభానంద్, సయ్యద్ రజి పాల్గొన్నారు.

## వాడపల్లిలో వైకుంఠ ఏకాదశికి పటిష్ట బందోబస్తు : ఎస్‌పి

**ప్రజాశక్తి - ఆత్రేయపురం**

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు అన్నారు. గురువారం రాత్రి ఆయన వాడపల్లి వెంకన్న ఆలయానికి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ డిసి నల్లం చక్రధర రావుతో ఏర్పాట్లు పరిశీలించారు. ఆయన వెంట కొత్తపేట డిఎస్‌పి వై.గోవిందరావు, రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ ఎస్ రాము ఉన్నారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా గురువారం దేవదాయ శాఖ ఆర్‌జెసి కె.సుబ్బారావు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన ఆలయ డిసి నల్లం చక్రధర్ రావుతో యాత్రికులకు కల్పించే సౌకర్యాలపై సమీక్షించారు .

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి

## ఏర్పాట్లపై మంత్రి సమీక్ష

**అమలాపురం:** వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై గురవారం జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, అచ్చెన్నాయుడు జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వాడపల్లిలో వెంకన్న ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్‌పిలను ఆదేశించారు.వేలాది మంది యాత్రికులు వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనానికి వస్తున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.

# నేరాలు ఘోరాలు

## పాత్రికేయుడు ఆత్మహత్యా యత్నం

**ప్రజాశక్తి - సామర్లకోట**

సామర్లకోట భీమేశ్వరాలయం కొత్త వంతెన పైనుంచి గోదావరి కాలువలో దూకి పెదపూడి మండలానికి చెందిన పాత్రికేయుడు షేక్ సలీం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో స్థానిక రైల్వే గేట్ సమీపంలో ఉన్న భీమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే వంతెన పైనుంచి గోదావరి కాలువలో దూకి ఆత్మహత్నా యత్నంకు పాల్పడగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పెదపూడి గ్రామానికి చెందిన షేక్ సలీం పలు పత్రికలతో పాటు పలు మీడియా ఛానళ్లలో పని చేశారు. కొంతకాలం పాటు సలీం సామర్లకోట పట్నంలోని ఇస్మాయిల్ నగర్‌లో నివసించారు. కుటుంబ సమస్యల నేపథ్యంలో సలీం ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్టు తెలుస్తోంది. సిఐ కీష్ణ భగవాన్ సంఘటనా స్థలానికి చేరుకొని గజ ఈత గాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు

**ప్రజాశక్తి - సామర్లకోట**

సామర్లకోట రైల్వే ఓవర్ బ్రిడ్జిపై మోపెడ్‌ను ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్న సంఘటనలో గురువారం ఒక వృద్ధునికి తీవ్ర గాయాలయ్యాయి. సామర్లకోట నుంచి బైకుపై ఉండూరు వెళతున్న లక్ష్మణరావును రాజమహేంద్రవరం వైపు నుంచి కాకినాడ వెళుతున్న ఆయిల్ ట్యాంకర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఢీకొంది. లక్షణరావు కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## యువకుడి ఆత్మహత్య

**ప్రజాశక్తి - కాజులూరు**

ఉరేసుకుని ఒక యువకుడు యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పల్లిపాలెంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పిల్లి మధు సాయి చంద్రశేఖర్ (25) అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నాడు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో గదిలోకి వెళ్లి ఉరేసుకోగా అమ్మమ్మ గమనించి స్థానికులను పిలిచారు. దూలానికి వేలాడుతున్న చంద్రశేఖర్‌ను కిందకి దింపగా అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చంద్రశేఖర్ సోదరి దుర్గా మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గడ్డి మందు తాగిన వివాహిత మృతి

**ప్రజాశక్తి-గొల్లప్రోలు**

భర్తతో గొడవపడి గడ్డి మందు తాగిన భార్య చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందింది. మండలంలోని చిన జగ్గంపేటకు చెందిన సత్తెనపల్లి తలుపులమ్మ (49) భర్త చంటబ్బాయి గొడవపడ్డారు. దీంతో తలుపులమ్మ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయ ప్రయత్నం చేసింది వెంటనే కాకినాడ జిజిహెచ్ తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందింది. ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు దర్యాప్తు చేసినట్టు తెలిపారు.

## గోనె సంచుల గొడౌన్ దగ్ధం

**ప్రజాశక్తి - బిక్కవోలు**

పందలపాక గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గోనె సంచుల గొడౌన్ దగ్ధమైంది. గురువారం గొడౌన్ నుంచి మంటలు చెలరేగడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. సుమారు రూ.2లక్షల ఆస్తి నష్టం ఉంటుందని ఎస్ఎఫ్ఒ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యజమానిని పరామర్శించారు.

## చోరీ కేసులో నలుగురికి జైలు

**ప్రజాశక్తి -కపిలేశ్వరపురం**

చోరీ కేసులో నలుగురికి ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టు జడ్జి ఐ.ప్రవీణ్ కుమార్ గురువారం ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష రూ.10 వేల చొప్పున రిమానా విధించినట్లు అంగర ఎస్ ఐ రవి కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కపిలేశ్వరపురానికి గరగపాటి సూర్యకుమారి ఇంటిలో లేనప్పుడు బంగారం, వెండి ఆభరణాలు చోరీ అయ్యాయి. బాధితురాలుదీనిపై 2023 జూలై 17న అంగర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్ఐ జి. చంటి కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితులు కాజులూరుకు చెందిన షేక్ అజీజ్, రాజమహేంద్రవరానికి ఎ చెందిన యడ్ల ఉషా సూర్య వెంకటనరేష్, తాతపూడికి చెందిన కాండ్రేగుల శ్రావణ కృష్ణ, ఇంద్రపాలెంకు చెందిన ముసినాడ గౌరీ మల్లేశ్వరికి పై విధంగా జైలు శిక్ష విధిస్తూ తీర్పు విలువరించినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితురాలు తరపున ఏపీపీ విల్లా శ్రీరాములు కేసు వాదించారన్నారు.

## లక్ష్మీనారాయణ మృతి తీరని లోటు

**ప్రజాశక్తి -ఉప్పలగుప్తం**

వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సూదా లక్ష్మీనారాయణ ఆకస్మిక మృతి వికలాంగులకు తీరని లోటని వికలాంగ మహా సంఘటన్ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సురేష్ అన్నారు. ఉప్పలగుప్తంలో గురువారం సురేష్ విలేకరులతో మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా వికలాంగుల సమస్యల కొరకు లక్ష్మీ నారాయణ పోరాటం చేశారన్నారు. లక్ష్మీనారాయణ కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో వికలాంగ మహా సంఘటన్ కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షులు దొడ్డిపట్ల శ్రీనివాస్,జనిపెల్ల సంపత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## 'తిరుపతి' తొక్కిసలాట ప్రభుత్వ వైఫల్యమే

**ప్రజాశక్తి - రాజోలు**

తిరుమల తిరుపతి దేవస్థానంలో తొక్కిసలాట పూర్తి ప్రభుత్వ వైఫల్యమని మాజీ నెడ్ కాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ ఆరోపించారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ తిరు మల తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు పరిహారం అందించాలి అని డిమాండ్‌చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఎప్పుడు ఇటువంటి దారుణమైన సంఘటనలు జరగలేదన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పదో తరగతి మోడల్ పేపర్ల అందజేత

**ప్రజాశక్తి - ఉప్పలగుప్తం**

యుటిఎఫ్ రూపొందించిన టెన్త్ తరగతి మోడల్ పేపర్లను గురువారం భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయ కమ్మ జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. హెచ్ఎం ఎన్.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో యుటిఎఫ్ రూపొందించిన మోడల్ పేపర్లను పాఠశాల పూర్వ విద్యార్థి కేంద్రీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రిన్సిపల్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆకొండి వీర సత్యనారాయణ శాస్త్రి సహకారంతో ఆయన సోదరుడు ఆకొండి సీతారామయ్య చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ గుర్లింక చిన్న, గ్రామ పెద్దలు గొలకోటి తాతాజీ, మంచెం బాబి, ఉపాధ్యాయులు రాయి వెంకటేశ్వరరావు, అరవ స్వామి నాయుడు, నడింపల్లి పద్మనాభం, కామన మధుసూదనరావు, కరాటం ప్రసాద్, వేటూరి, లక్ష్మి, పూర్ణిమ, మహేష్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు అందజేసిన మోడల్ పేపర్స్

## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

**ప్రజాశక్తి - ఆలమూరు**

ఇటీవల మంగళగిరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-17 క్రికెట్ పోటీలలో జొన్నాడకు చెందిన కెప్టెన్ పెద్దింటి నరసింహ కాశ్యప్ జట్టు తృతీయ స్థానం స్థానం జాతీయస్థాయి పోటీలకు ఎంపికయింది. 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనగా తూర్పుగోదావరి జిల్లా జట్టు సత్తాచాటింది. ఈ జట్టు కోచ్ గా తోట రవి ఉండగా కెప్టెన్‌గా నరసింహ కాశ్యప్ వ్యవహరించారు. కాశ్యప్ ను గురువారం పలువురు అభినందించారు.

### సర్టిఫికెట్స్, చెక్కులు పోయినవి

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, పులిదిండి గ్రామానికి చెందిన కె.వి సుబ్బరాజు అను నేను ది. 06-01-25వ తేదీ మద్యాహ్నం 3 గంటలకు పులిదిండి మా ఇంటి వద్ద నుండి రావులపాలెం వెళుతుండగా మార్గం మధ్యలో బ్యాగ్‌లో ఉన్న నా 10th, inter, డిగ్రీ మరియు ఐసీఐసీఐ బ్యాంక్ Cheaques No. 806390 to 806399 and 800301 to 800350, Ing బ్యాంకు 119000 to 119025, Dhanalaxmi Bank 680591 to 680610 నెంబరు గల చెక్కులు మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింద అడ్రస్‌కి అందజేయగలరు.

**కె.వి.సుబ్బరాజు**
**D.No. 1-69-1/3, Pulidindhi Village,**
**Atreyapuram Mandalam,**
**Dr. B.R.Ambedhkar Konasema District**
**Cell: +917671804677**

ప్రకటన

**మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**
**డివిసి నెం.14/2022**

**బిట్వీన్:**
**అప్లికెంట్లు: తిరుమళ్ళ లక్ష్మి కుమారి వగైరా**
మరియు
**రెస్పాండెంట్లు: తిరుమళ్ళ రంజిత్ కుమార్ వగైరా**
**1 వ రెస్పాండెంట్:**
**తిరుమళ్ళ రంజిత్ కుమార్, తండ్రి: గౌతు మునేశ్వర రావు,** డి.నెం. 1-34, అట్లపాడు, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మీ భార్య మరియు పిల్లలు మీ పై నను మరియు మీ కుటుంబ సభ్యులు వగైరాలు పైన పై కోర్టులో దాఖలు చేసిన పై నెంబరు కేసులో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీస్లు పంపించినను అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా నోటీసులు అమలు నిమ్మిత్తము ది.27.01.2025 సం.రం.తేదీనకు వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయము గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//బై ఆర్డర్//
**కొండూరి అనంతపద్మనాభం,**
**ఇందుకూరి వెంకట నరసింహరాజు,**
**ది.09.01.2025** **పిటీషనరు తరపు న్యాయవాదులు**

ప్రకటన

నా క్లయింట్ అంజూరి హంసలేఖ, తండ్రి : శ్రీనివాసరావు వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధిత యాజమాన్య బదిలీలు ద.నెం.లు 6078/1996, 82/2007 అన్ రిజిష్టర్డ్ వీలునామా తేది : 19-9-2013లుగా జరిగినది. అయితే అమ్మకపుదారు అయిన మాసాబత్తుల సూర్యప్రకాష్ S/o లేటు శ్రీరామమూర్తి మాత్రమే పూర్తి యాజమాన్య హక్కులు కలిగి సదరు అమ్మకం చేయునదిగా తెలియజేయుచున్నారు. **షెడ్యూల్ ఆస్తి వివరాలు** :తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం యస్.ఆర్.ఓ., రమణయ్యపేట గ్రామ పంచాయతీ, సర్వే నెం. 294, డోర్ నెం. 10-198, ఆర్‌సిసి డాబా, 66 అదరపు గజాలకు హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : ఇడబ్ల్యుస్ హౌస్ నెం. 44, ఉత్తరం : ఇడబ్ల్యుస్ హౌస్ నెం. 50, దక్షిణం : ఇడబ్ల్యుస్ హౌస్ నెం. 48 ద్వారా నా క్లయింట్ అంజూరి హంసలేఖ గారు ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు నందు గృహరుణం పొందుతున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు దినముల లోగా ఈ నా/మా సంతకందారుని అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గాని ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియ జేస్తున్నాను.

**ఇట్లు**
**కె.సర్వేశ్వరరావు,**
**కె.అలేఖ్య,**
**న్యాయవాదులు,**
**డోర్ నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,**
**యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.**
**విజయవాడ. ఫోన్ : 95818 73334.**

ప్రకటన

నా క్లయింట్ కంచెర్ల వినోద్‌కుమార్ తండ్రి : రాందాసునాయుడు వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధిత యాజమాన్య బదిలీలు ద.నెం.లు 53431/2024, 955/2023, 9720/2020, 6730/2020, 329/2019, 8829/2018, 7923/2017 గా జరిగినది. అయితే అమ్మకపుదారు అయిన మేడికొండ కిరణ్‌కుమార్ తండ్రి : లాజరు మాత్రమే పూర్తి యాజమాన్య హక్కులు కలిగి సదరు అమ్మకం చేయునదిగా తెలియజేయుచున్నారు. **షెడ్యూల్ ఆస్తి వివరాలు** : పూర్వపు తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, కరప మండలం, కాకినాడు రిజిస్ట్రారులో చేరిన, నడకుదురు గ్రామం, సర్వే నెం. 60/3, 60/2, ప్లాట్ నెం. 58 & 59లలో 128 చదరపు గజాలలో గల డాబా మద్దులు : తూర్పు : ప్లాట్‌నెం. 92, 93, పడమర : రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 59, దక్షిణం : ప్లాట్ నెం. 58 ద్వారా నా క్లయింట్ కంచెర్ల వినోద్‌కుమార్ గారు ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు నందు గృహరుణం పొందుతున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు దినముల లోగా ఈ నా/మా సంతకందారుని అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియ జేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గాని ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియ జేస్తున్నాను.

**ఇట్లు**
**కె.సర్వేశ్వరరావు,**
**కె.అలేఖ్య,**
**న్యాయవాదులు,**
**డోర్ నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,**
**యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.**
**విజయవాడ. ఫోన్ : 95818 73334.**

**In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 80 of 2022**

*Between:*
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ***...Disputant***
AND
Sri. A.V.R.Krishna Rao and Others ***...Opponents***

***Opponent No-1:*** Adabala Venkata Rama Krishna Rao, S/o. A.Venkateswara Rao, Hindu, 34 years, Prop: M/s. Saanvika Agencies, Near Magic Wings, Opp: Victory Bazar, Amalapuram, R/o. D.No. 1-281, Nandampudi, Ambajipeta Mandal, Dr. B.R.A.Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 14,02,640/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. 1వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07-2-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 07-2-2025వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

*Amalapuram*
*Date: 27-12-2024*

**By Order of**
**Deputy Registrar of Chits**
KAKINADA

**In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 227 of 2021**

*Between:*
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ***...Disputant***
AND
Sri. Ch.Srinivas and Others ***...Opponents***

***Opponent No-5:*** Basava Kishore Simhadri, S/o. B.Nanda Gopala Rao, Hindu, 42 years, Prawn Culture, R/o. D.No. 1-119/1, Munipalli, Chinagadavilli, Uppalaguptam Mandal, Dr. B.R.A.Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 76,120/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. 5వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07-2-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 07-2-2025వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

*Amalapuram*
*Date: 27-12-2024*

**By Order of**
**Deputy Registrar of Chits**
KAKINADA

**In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 148 of 2021**

*Between:*
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ***...Disputant***
AND
Sri. G.Seshumani and Others ***...Opponents***

***Opponent No-3:*** Gella Satish Kumar, S/o. G.Satyanarayana, Hindu, 40 years, Electrical Technician, Arvin Encon Ltd., ONGC HPHT Asset, Beach Road, Kakinada, Kakinada District, R/o. D.No. 1-130, Gellavari Street, Prakasam Street ending, Amalapuram, Dr. B.R.A.Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 34,284/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. 3వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07-2-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 07-2-2025వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

*Amalapuram*
*Date: 27-12-2024*

**By Order of**
**Deputy Registrar of Chits**
KAKINADA

**In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 75 of 2022**

*Between:*
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ***...Disputant***
AND
Sri. Pechetti Naga Satyanarayan and Others ***...Opponents***

***Opponent No-1:*** Pechetti Naga Satyanarayan, S/o. P.Venkateswara Rao, Hindu, 36 years, Coconut Business, R/o. D.No. 4-20/1, Ramalayam Street, Bhatnavilli, Amalapuram Mandal, Dr. B.R.A.Konaseema District.

***Opponent No-2:*** Pechetti Satyavathi, W/o. P.Naga Satyanarayana, Hindu, 26 years, R/o. D.No. 4-20/1, Ramalayam Street, Bhatnavilli, Amalapuram Mandal, Dr. B.R.A.Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 86,383/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. 1 మరియు 2వ అపోనెంట్‌లు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07-2-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 07-2-2025వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

*Amalapuram*
*Date: 27-12-2024*

**By Order of**
**Deputy Registrar of Chits**
KAKINADA

**మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఒ.ఎస్. నెం. 109/2016 ఇన్**
**ఐ.ఎ. నెం. 379/2023**

*బిట్వీన్:*
గద్దే వరలక్ష్మి **-వాది**
మరియు
చావా లక్ష్మి (డైడ్), వగైరా **-ప్రతివాదులు**

***ఆర్-5:*** నల్లూరి ధనలక్ష్మి, భర్త: తెలియదు, వయస్సు 43 సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం

***ఆర్-10:*** పశిల శ్రీనివాస్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 25 సం॥లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

***ఆర్-11:*** పశిల జగదీష్‌కుమార్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 23 సం॥లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు Delay Condone చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 21-01-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

**సిహెచ్.కనక దుర్గారావు**
**సిహెచ్.చంద్రశేఖర్,** అడ్వకేట్స్,
డోర్ నెం. 16-10-16, కబాడి వీధి
పెద్దాపురం-533437, కాకినాడ జిల్లా

**మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఒ.ఎస్. నెం. 109/2016 ఇన్**
**ఐ.ఎ. నెం. 380/2023**

*బిట్వీన్:*
గద్దే వరలక్ష్మి **-వాది**
మరియు
చావా లక్ష్మి (డైడ్), వగైరా **-ప్రతివాదులు**

***ఆర్-5:*** నల్లూరి ధనలక్ష్మి, భర్త: తెలియదు, వయస్సు 43 సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం

***ఆర్-10:*** పశిల శ్రీనివాస్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 25 సం॥లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

***ఆర్-11:*** పశిల జగదీష్‌కుమార్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 23 సం॥లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు Delay Condone చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 21-01-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

**సిహెచ్.కనక దుర్గారావు**
**సిహెచ్.చంద్రశేఖర్,** అడ్వకేట్స్,
డోర్ నెం. 16-10-16, కబాడి వీధి
పెద్దాపురం-533437, కాకినాడ జిల్లా

**మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఒ.ఎస్. నెం. 109/2016 ఇన్**
**ఐ.ఎ. నెం. 381/2023**

*బిట్వీన్:*
గద్దే వరలక్ష్మి **-వాది**
మరియు
చావా లక్ష్మి (డైడ్), వగైరా **-ప్రతివాదులు**

***ఆర్-5:*** నల్లూరి ధనలక్ష్మి, భర్త: తెలియదు, వయస్సు 43 సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం

***ఆర్-10:*** పశిల శ్రీనివాస్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 25 సం॥లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

***ఆర్-11:*** పశిల జగదీష్‌కుమార్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 23 సం॥లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు Delay Condone చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 21-01-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

**సిహెచ్.కనక దుర్గారావు**
**సిహెచ్.చంద్రశేఖర్,** అడ్వకేట్స్,
డోర్ నెం. 16-10-16, కబాడి వీధి
పెద్దాపురం-533437, కాకినాడ జిల్లా